నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

మంగళవారం 3 అక్టోబర్ 2023 TUESDAY, OCTOBER 3, 2023 | YADADRI BHUVANAGIRI | పేజీలు PAGES : 12




నల్లగొండలో ఐటీ హబ్‌ను ప్రారంభించి సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగులతో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ కర్ణన్

# కడుపు నిండా సంక్షేమం.. కంటి నిండా అభివృద్ధి

**జగదీశన్న కష్టమే 24 గంటల కరెంట్**

**కరెంట్ లేదన్నదైనా తేలాలి.. కాంగ్రెస్ దరిద్రమైనా పోవాలి**

- పనిచేసే ప్రభుత్వాన్ని, నేతలను ప్రోత్సహించాలి
- కోతలరాయుడు కోమటిరెడ్డిది పూటకో మాట
- మంత్రిగా ఉండి నల్లగొండకు చేసిందేమిటో చెప్పాలి
- రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖల మంత్రి కేటీఆర్
- సూర్యాపేట, నల్లగొండలో మంత్రి జగదీశ్‌రెడ్డితో కలిసి ఐటీ హబ్ ప్రారంభోత్సవం
- కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం
- అనంతరం బహిరంగ సభలో ప్రసంగించిన మంత్రులు

**‘కడుపు నిండా సంక్షేమం, కంటి నిండా అభివృద్ధితో సూర్యాపేట ఎంతో మారింది. రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు ఆదర్శంగా రూపుదిద్దుకున్నది.** ఇంకా ఏమి కావాలో ప్రజలు చెప్పాలి. నిధులు ఎన్ని కోట్లయినా ఇస్తాం’ అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. నల్లగొండను దత్తత తీసుకుని నిధులిచ్చింది ముఖ్యమంత్రి కేసీఆర్ అయితే.. ఆ నిధులతో సొంతింటిని దగ్గరుండి నిర్మించుకున్న మాదిరిగా నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఘనత ముమ్మాటికీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డిదేనని తెలిపారు. సోమవారం సూర్యాపేట, నల్లగొండలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్‌ను మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డితో కలిసి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఆ తర్వాత ప్రగతి నివేదన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో 6 గంటల కరెంట్ ఇచ్చిన చరిత్ర లేదన్నారు. విద్యుత్ శాఖ మంత్రి జగదీశన్న కష్టంతోనే 24 గంటల కరెంట్ వస్తున్నదని తెలిపారు. 24 గంటల కరెంట్ రావట్లేదని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలను కేటీఆర్ కొట్టిపారేశారు. ‘వెంకన్నా ఏమైనా అనుమానాలు ఉంటే ఎక్కడికి వస్తారో చెప్పండి బస్సులు పెడుతాం. కరెంట్ తీగలను గట్టిగా పట్టుకోండి. కరెంట్ వస్తుందో లేదో తెలుస్తది’ అని చురకలంటించారు. మంత్రి జగదీశ్‌రెడ్డికి సూర్యాపేటలో ఈ సారి డిపాజిట్ కూడా రాదంటున్న కోమటిరెడ్డి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అంతకుముందు ఐటీ హబ్‌లో ఉద్యోగులు, కంపెనీల ప్రతినిధులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతవిద్యార్థులకు ఐటీ కొలువులను చేరువ చేశామని, రానున్న రోజుల్లో మరింత మందికి ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.

*– నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్ 2 (నమస్తే తెలంగాణ)*


మధ్య పేజీల్లో..




నల్లగొండలో ప్రగతి నివేదన సభలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్



సూర్యాపేటలో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డికి భారీ ర్యాలీతో స్వాగతం పలుకుతున్న కళాకారులు, బీఆర్ఎస్ శ్రేణులు

## స్వరాష్ట్రంలో గాంధీజీ కలలు సాకారం


3లో..


- గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి
- సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు
- మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి




తుర్కపల్లి మండలం వెంకటాపురంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

## అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- ప్రతి కార్యకర్తకు అండగా పార్టీ
- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- ముద్దాపురం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరిక


2




కాంగ్రెస్ పార్టీకి చెందిన వలిగొండ మండలం ముద్దాపురం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీతోపాటు పలువురికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## భువనగిరి కాంగ్రెస్‌లో విభేదాలు

- కుంభం, పంజాల వర్గాలుగా విడిపోయిన నేతలు
- వేర్వేరుగా పార్టీ కార్యక్రమాలు, ర్యాలీలు


3